112018601

# ప్రబోధ 1

దివ్యాత్మస్వరూపులైన అధ్యాపకులారా!

ఆలోచించగల ప్రతి మానవుని అయోమయ స్థితిలో ముంచెత్తే సమ
స్యలు యీనాడు విద్యారంగములో విరివిగా కనుపించుచున్నవన్న విషయము విజ్ఞులకు విదితమే.
నిత్య జీవితమునకు సంబంధించిన ప్రతిరంగమును పుష్టివంతముగను, అనుకూలవంతముగను
తీర్చిదిద్ద వలసిన బాధ్యత విద్యాసంస్థలపైన వున్నది. విద్యకు ప్రధానమైన వినయవిధేయతలు
సేవా భావము, విశాలహృదయము యీనాడు కొంతవరకు కుంటువడినవి. మానవతా గుణములై
న సత్య, ప్రేమ, సహనాదులు యేమాత్రము మచ్చునకు కూడా కనుపించుటలేదు. కనుకనే
నేడు విద్యాలయములు అశాంతి మందిరములుగా తయారగుచున్నవి. దీనికి కారణమేమ
ని విచారించగా అనేకమంది విద్యార్థులే దీనికి కారణమని చెబుతున్నారు. ఇది సరైన జవాబు
కాదు. దీని విషయమై గుర్తించే వ్యక్తులు కూడను కన్పించుటలేదు. ప్రత్యక్షముగా, పరోక్షముగా
యింకా అనేకవిధములుగా కూడను అనేక కారణములుంటున్నవి.

విద్యార్థుల యొక్క భావములను కొంతవరకు అధ్యాపకులు గుర్తించుటము
లేదు. అధ్యాపకుల యొక్క వాక్యములు విద్యార్థులు శిరసావహించుటము లేదు. ఈ కారణముల చేత
పాలక వర్గమైన వారు కూడను తమ బాధ్యతను గుర్తించుటలేదు. వీరి సాధక బాధకములను గుర్తిం
చే ప్రభుత్వము కూడ సకాలములో సరైన చర్యలు తీసుకొనటం లేదు. ఈ కారణంచేత విద్యార్థుల
ఓర్పును కోల్పోయి కొన్ని విధములైన అలజడులను ప్రారంభించటానికి ప్రయత్నిస్తున్నారు. ఈ సమ
యాన్ని పురస్కరించుకొని కొంతమంది రాజకీయవేత్తలు యిందులో ప్రవేశించి, యింకా అనేకదు
ష్టశక్తులు యిందులో ప్రవేశించి విద్యాసంస్థలను రణరంగములుగా మార్చుచున్నవి. ఈ పరిస్థితుల
ను గమనించి పోలీసులు ప్రవేశించి విద్యాసంస్థలను మూసి వేయుచున్నారు. సరస్వతీ నిలయములైన
విద్యాసంస్థల యందు యీ విధమైన హింసాకాండలు జరుగుట విరుద్ధమైన చర్యలు. దీని కారణము
గుర్తించే వ్యక్తులు అయోమయ స్థితిలో వుంటున్నారు. దీనికి సరైన విమోచన యేమిటనేది చాలా జ
టిలమైన పరిస్థితిలో వుంటున్నాది. సరైన కారణము గుర్తించలేక దీనికి అనేక విధములైన వృథాలు
పన్నుతున్నారు అధికారులు. కని పెంచిన తల్లిదండ్రులు దీనికి బాధ్యులు. బుద్ధి వికాసమునకు తోడ్ప
డే అధ్యాపకులు దీనికి కారణము. పాలక వర్గము కూడా సరైన విషయములను గుర్తించి వర్తించక పో
వటము యీ పాలక వర్గము యొక్క దోషము. పరిపాలకులు, యీ సంస్థ పాలక వర్గము వారి యొక్క పరి

112018602

స్థితిని చక్కగా గుర్తించక తామసము చేయటము. సకాలములో దీనిని పరిష్కరించక పోవటము, ప్రభుత్వము యొక్క దోషము, నైతిక ఆధ్యాత్మిక శీల తత్వమును యినుమడింప జేయగల రచయితల యొక్క తప్పు కూడను యిందు వుంటున్నది. ముఖ్యముగా యిందులో ఎవరెవరి బాధ్యత వారు సక్రమముగా గుర్తించక పోవటమే దీనికి మూలకారణము. ఈ విద్యాసంస్థలలో యేర్పడిన యీ సమస్యలకంతా మూల కారణము తల్లిదండ్రులు, అధ్యాపకులు, పాలకవర్గము వారు, ప్రభుత్వము, రచయితలు.

ఈనాడు స్వాతంత్ర్యము వచ్చి ముప్పది తొమ్మిది సంవత్సరములైనప్పటికిని బ్రిటీషువారు ప్రారంభించిన పద్ధతినే అవలంబిస్తూ దానిని సక్రమైన మార్గములో మార్చుకొనలేక పోతున్నారు. భారతీయులు. బ్రిటీషువారు ఏ ఉద్దేశ్యముతో యీ పద్ధతిని స్థాపించిరి అనే సత్యాన్ని కూడ నేటి వరకు కూడ గుర్తించలేక పోతున్నారు భారతీయులు. ఈ విద్యావిధానమును ప్రారంభించుటకు పూర్వమే మెకాలే ఒక దీక్షను పూనాడు. బ్రిటీష్ వారు స్థాపించిన విద్యావిధానము భారతీయుల యొక్క రక్తమాంసములందును, భావములందును, రంగులయందును కూడ బ్రిటీష్ వారుగా తయారు చేయవచ్చుననే విశ్వాసము అతను వెలిబుచ్చారు. వారి సానుకూల నిమిత్తమై యీ పద్ధతులంతా ప్రారంభించారు. విద్య కేవలము ఉద్యోగ నిమిత్తమనే విశ్వాసమును భారతీయుల హృదయములో ఘాటుగా నాటుకొని పోయేటట్లుగా బోధించుతూ వచ్చారు. విద్య ఉద్యోగ నిమిత్తమే కాకుండా విజ్ఞాన సముపార్జన నిమిత్తమై యేర్పడినదనే సత్యాన్ని యీనాటికి కూడ భారతీయులు గుర్తించలేక పోతున్నారు. కనుక విద్యార్థుల యొక్క భావములందు యీ మార్పును ప్రప్రథమములో మనము కల్గించాలి. తమ కాళ్ళపైన తాము నిలచునే శక్తిని తాను సంపాదించుకొనే మార్గాన్ని వాళ్ళకి బోధించాలి. కర్మవీరులుగా మనం తయారు చేయాలి. కేవలం మాటలను కట్టిపెట్టి పనియందు ప్రావీణ్యులయ్యేటట్లుగా మార్గమును మనము అవలంబించాలి. తెలివితేటలను పెంచుకొనుటయే విద్యయొక్క ప్రధానమైన లక్ష్యము కాదనియు, ఆ పెంచుకున్న తెలివితేటలను ఆచరణయందుంచి సమాజములో వున్న సర్వప్రజలను కూడను అనుకూలవంతమైన రీతిగా తీర్చిదిద్దాలని వాళ్ళు గుర్తించాలి. కేవలం తలలయందు మాత్రము ideals అభివృద్ధి చేసుకుంటూ పోవటంచేత యిది కేవలం నిరుపయోగమైన జీవితముగా రూపొందుతూ వస్తుంది. An idle mans mind is devil's workshop అన్నారు. ఈ యొక్క హృదయాలకు చేతినిండుగా పని అందించాలి. వారికి తగినంత పని లేకపోవటంవల్లనే తమయొక్క తెలివితేటలను పెడ మార్గములో పట్టిస్తూ వస్తున్నారు. ఈనాడు ఎక్కడ చూచినప్పటికిని సెక్స్, డిటెక్టివ్స్ యీ బుక్స్ విరివిగా వుపయోగపెడుతున్నారు. ఈ విధమైన నిరుపయోగమైన గ్రంధములు అభివృద్ధి అయిపోయి ఉపయోగకరమైన గ్రంధములు వృద్ధివించలేక పోవటము చేతనే యీ విద్యార్థుల యొక్క పరిస్థితులు చాలా తారుమారుగా వున్నవి.

విద్యార్థులకు ప్రధానమైనది నైతిక, ఆధ్యాత్మిక శీలము. ఈ విధమైన నైతిక

112018603

ఆధ్యాత్మిక తత్వాలను వారు హృదయము నందు నింపుకున్నప్పుడే యీనాటి విద్యావిధానము సార్థకమవు
తుంది. నైతిక, ఆధ్యాత్మికములు వస్త్రమునకు పడుగుపేక వంటిది. దీనిని విడదీయటానికి వీలుకా
నిది. ఈ రెండును చేరినప్పుడే మానవుని యొక్క శీలతత్వము అత్యున్నత స్థితికి పోతుంది. ఈనాడు
విద్యావిధానములో యిలాంటి ప్రబోధలు అత్యవసరముగా జరపాలి. నిజముగా విద్యార్థులెవరని విచా
రిస్తే అధ్యాపకులే నిజమైన విద్యార్థులు. విద్యార్థులు ఏదో ఒక subject, ఒక course, ఒక degree
వరకే గ్రంథాలు పఠిస్తూ వుంటారు. కాని అధ్యాపకులు జీవితమంతా గ్రంథములు పఠిస్తూ వుండాలి.
జీవితమంతా చదవగల్గినవారు అధ్యాపకులే. వారు చదివినప్పుడే విద్యార్థులకు ఆ విద్య అందిం
చటానికి అవకాశముంటుంది. నిరంతరము మండుతున్న జ్యోతినందే మిగిలిన జ్యోతులు అం
టించుకొనుటకు సాధ్యమవుతుంది. కనుక అధ్యాపకులు నిరంతరము ప్రకాశించే జ్యోతులవంటి
వారు. అధ్యాపకుల యొక్క తత్వము, అధ్యాపకుల యొక్క ఉద్యోగము చాలా తక్కువ స్థాయిలో వున్న
దిగా భావిస్తూ వుంటారు. ఇది సరైనది కాదు. అధ్యాపకులు సరైన రీతిగా వుండినప్పుడే విద్యార్థు
లను భావి భారతోద్ధారకులుగా తీర్చిదిద్దటానికి సాధ్యమవుతుంది. అనేక మందిని భారతదేశ
ము యొక్క పరిపాలకులుగా తయారు చేసేవారు అధ్యాపకులే. రాజకీయ నాయకులుగాను
దేశోద్ధారకులుగాను తయారు చేసేది అధ్యాపకులే. ఆ సత్యాన్ని యీనాడు అధ్యాపకులు గుర్తించు
కొనలేక కేవలము కింగ్స్‌ని మాత్రం చూసి ఆనందిస్తున్నారు. కాని మేము King makers అనే
సత్యాన్ని గుర్తించుకోలేక పోతున్నారు. కనుక అధ్యాపకులు King makers గా వుండాలి. ఆ
King makers యేవిధముగా వుండాలంటే ఆదర్శవంతమైన makers గా వుండాలి.

విద్యార్థుల యొక్క భవిష్యత్తు యేవిధమైన యిక్కట్లకు గురౌతారో అనే
సత్యాన్ని ముందుగనే విచారించి మాస్టరు ప్లాను వేసుకొని దానిని బోధించటానికి ప్రయత్నిం
చాలి. విద్యార్థులకు ఎల్లప్పుడు చదివేపని లేక లేబరేటరీలో చేసేపని వారికి నియమించటము
అంత సరియైనది కాదు. జీవితములో విద్య ఒక్కటి మాత్రమే అంగముకాదు. జీవితము అనేక
శాఖలతో కూడినది. వారి మనసుకు, మనిషికి కొంత విశ్రాంతి నందించాలి. తెల్లవారినది మొదలు
రాత్రివరకు వారికి గ్రంథపఠన మందే, పరిశోధనల యందే కాలము గడిపిన యీ యొక్క మా
నసిక తత్వము కొంతవరకు బలహీన పడ వచ్చును. ఈ విశ్రాంతి అంటే ఏమిటి? పరుపు వేసు
కొని పండుకొనటమా లేక గదిలో కూర్చొని హాయిగా తన భావాలను తాను ఊహించుకొనటమా
యిది కాదు విశ్రాంతి. Change of work is rest. కొంతసేపు చదవటము, కొంతసేపు ఆ
డటము, కొంతసేపు పాడటము అనేక యితర పవిత్ర కార్యములలో ప్రవేశించటము. ఈ విధ
మైన వృత్తులలో వాళ్ళు ప్రవేశించటానికి కావలసిన ఉత్సాహ ప్రోత్సాహములను అధ్యాపకులు వారి
కి అందించాలి. ఈ విద్యారంగముల యందు కొన్ని విపరీతమైన వృత్తులు కూడను అభివృద్ధి

112018604

అవుతున్నాయి. కొన్ని విద్యాసంస్థల లోపల ప్రభుత్వము యొక్క బలహీనత అని చెప్పవచ్చును. ఇందులో ఎలక్షన్లు అభివృద్ధి అవుతున్నాయి. ఇవి విద్యార్థుల యొక్క జీవితాన్ని మరింత కోల్పోయేటట్లుగా చేస్తున్నాయి. ఎలక్షన్లలో ఏమాత్రం ప్రవేశించ కూడదు. ఎవరు అన్యరంగముల యందు కూడను, ఉత్తమ స్థాయిలో పవిత్రమైన భావములతో, సరైన నడవడికతో, మార్గాలు సరైన రీతిలో తెచ్చుకుంటారో వారిని మనం దీనికి అధికారిగా మనం నియమించుకోవాలి. ఇవి సాధారణముగా సర్వవిద్యాసంస్థల యందు వుండవలసిన ప్రధాన లక్షణాలు. కాని మన Institute లోపల దీనికి మాత్రం సంబంధము లేదు. చిత్తశుద్ధి కల్గిన అధ్యాపకులు, పవిత్ర ప్రేమ కల్గిన విద్యార్థులు యీ సంస్థలో అధికముగా వుంటున్నారు. మార్గదర్శకులైన అధ్యాపకులు, భవిష్యత్తుకు రాజమార్గము నిర్మించే విద్యార్థులు మన Institute లో లేక పోలేదు. ఇలాంటి సదవకాశము మనకి లభించినప్పుడు సద్వినియోగ పరచు కోటం చాలా అవసరము. మన కాలమును మన కర్మమును, మన కాయమును యిలాంటి సదవకాశములో అర్పితము గావించటము అత్యవసరము. కేవలము తెల్లవారి తొమ్మిది గంటల నుండి సాయంత్రము ఐదు గంటల వరకే మన సర్వీసుని లేక అనేక విధములుగా కాలాన్ని వుపయోగ పెడుతున్నామని అధ్యాపకులు యేమాత్రం విచారించరాదు. వర్క్ లోడ్ ని మనం యేమాత్రం చింతించకూడదు. ఇలాంటి విద్యార్థులు లభించినప్పుడు మన కాలాన్ని సద్వినియోగము చేసుకోటమే ఒక పెద్ద అదృష్టముగా మనము భావించాలి. అలాంటి విశాల భావము అధ్యాపకులలో వున్నప్పుడే విద్యార్థుల యొక్క భవిష్యత్తు ఎంతైనా వున్నతస్థాయికి పోతుంది. ఏ సమయమైనా సరే విద్యార్థుల యొక్క సమస్యలు, బాధలు వచ్చినప్పుడు మనము పరిహారము చేయుటానికి సిద్ధంగా వుండాలి. దీనికి కాలాన్ని మనము వ్యర్థము చేయరాదు. వారికి సమస్యలేర్పడిన తక్షణమే వాటికి పరిహారం చేసేందుకు మనము సిద్ధముగా వుండాలి. ఆ స్వతంత్రము విద్యార్థులకు మనం అందించాలి. మనము యీ విధముగా ఆదర్శముగా వుండినప్పుడే సహజంగా విద్యార్థులు కూడను మనలను అనుసరించటానికి యేమాత్రము వెనుకంజ వేయరు. అధ్యాపకులు water tank వంటివారు. విద్యార్థులు taps వంటివారు. ఈ అధ్యాపకుల లోపల ఎలాంటి భావాలు మనము fill up చేసుకుంటామో యీ taps అనే విద్యార్థుల లోపల అలాంటి భావములే వస్తూ వుంటాయి. కనుక విద్యార్థులలో యేమైనా దోషములుండినాయంటే అవి అధ్యాపకుల యొక్క దోషములుండినాయంటే అవి అధ్యాపకుల యొక్క దోషములనే చెప్పవచ్చును. సకాలములోపల ఆ సమస్యలు పరిహారము చేసినప్పుడు తనకు విద్యార్థులకు కూడను ఎంతైనా ఉత్సాహ ప్రోత్సాహములు అభివృద్ధి అవుతుంటాయి.

నిజముగా మన Institute లో చేరిన విద్యార్థులు చాలా పవిత్ర హృదయులు. నిర్మల చిత్తులు. నిస్వార్థ హృదయులు. ఇలాంటి విద్యార్థులు మరొక సంస్థలో మనకు చిక్కరు. వేరువేరు విద్యాసంస్థలందు విద్యార్థులను చూస్తే అధ్యాపకులు, అధ్యాపకులను చూస్తే విద్యార్థులు వుద్రేకులైపోతున్నారు.

బయటి విద్యార్థులెవరిని చూచినప్పటికిని కేవలం ఆవేశ వుద్రేకాలతో వుండే ముఖములే కన్పిస్తుంటాయి. ప్రశాంతమైన ముఖములు యెక్కడా కనుపించటంలేదు. కారణమేమిటి? తమ యొక్క హృదయాలలో వుండేవి ముఖములో ప్రతిబింబిస్తూ వుంటాయి. మంచికాని చెడుకాని మన ముఖములలోనే కన్పిస్తుంటాయి. హృదయములో వుండేవి ముఖములో అద్దమువలె ప్రతిబింబిస్తూ వుంటాయి. మన విద్యాసంస్థలలో వుండే విద్యార్థుల ముఖములు నిరంతరము చిరునగవుతో చిందులు తొక్కుతూ వుంటాయి. ఆసమయాన్ని సమంగా మనం గుర్తించి వారిముందు మనము సరైన రీతిలో వర్తించాలి. వారి ఆనందమునకు గాని, వారి ఆశయములకు గాని, వారి వుత్సాహమునకు గాని యే మాత్రము మనము అడ్డు తగలకుండా చూచుకోవాలి. విద్యార్థులలో కొన్ని బలహీనతలు వుండవచ్చు. వారు చిన్నవారు. అనుభవము లేనివారు. విషయము తెలియక వివేకమును అభివృద్ధి పరచుకోలేనివారు. వినయవిధేయతలతో వారికే మాత్రం కూడను పరిచయం లేనివారు. కనుక అట్టి పిల్లలో కొన్ని దోషములు వుండటంలో యేమాత్రం ఆశ్చర్యం లేదు. కాని మనము అన్ని రంగముల యందు, అన్ని విధములైన మార్గములందు అనుభవజ్ఞులమై పోయి యీ విధమైన మార్గమును వారు అర్థము చేసుకోటానికి తగిన పరిస్థితిలో మనము సిద్ధముగా వుంటుండాలి. మనము శాంతముతో, సహనముతో వారితో సరైన సంబంధమును కల్పించుకొని సమాధాన మిచ్చే వ్యక్తులుగా తయారు కావాలి. విద్యార్థులు యువకులు. ఆ వయస్సు చాలా అలలతో కూడిన సముద్రము వంటిది. దానికే విధమైన ఆటంకములు కల్గినా వుద్రేకములధికమవుతుంటాయి. తక్షణమే వారు అధ్యాపకులపైన కొంతవరకును అసంతృప్తిని వెలుబుచ్చుతారు. శత్రుత్వమే లేకుండా పోతే సహనానికి అవకాశమే లేదు. కనుక ఆ విధమైన అలజడి మన సహనానికి తోడ్పాటు చేస్తున్నాదని భావించాలి. కనుక ప్రతి ఒక్కటి మన మంచి కోసమనే సత్యాన్ని గుర్తించాలి.

విద్యార్థులకు కొన్ని ఆధ్యాత్మిక, నైతిక విషయాలను కూడను అప్పుడప్పుడు ప్రవేశపెట్టాలి. ప్రతి బేస్తవారం moral classలు అని పెట్టుకున్నాం. కాని యీ moral classలలో జరిగేటి ఉపన్యాసాలతో మాత్రమే యిది మార్పు చెందేది కాదు. కొంతమంది అధ్యాపకులలో కొన్ని భావములు రావచ్చును. ఏమిటి ఎప్పుడు చూచినా భజనలు, సాధనలు యేదో పవిత్రమైన భావములే తెల్పుతూ వుంటే వీరికి విద్య యే విధముగా లోపల ప్రవేశిస్తుంది. వీరు విద్యావంతులు కాకుండా ఏ సన్యాసులౌతారో, ఏ యోగులౌతారో అనే సందేహములు కలుగవచ్చు. సాధువులు, సన్యాసులు, యోగులు అంత సులభము కాదు. విన్నంత మాత్రమున మార్పు చెందేది కాదు. మానవుని స్వభావము. ఇన్ని సంవత్సరముల నుండి మీరంతా వింటున్నారు. ఎంతమంది సన్యాసులయ్యారు! ఎంతమంది యోగులయ్యారు! ఇది సరైన భావము కాదు. నిజముగా సన్యాసులైనా మంచిదేగాని యీ అర్థములేని జీవితము, యీ విధమైన పవిత్ర భావములు లేని చదువుకంటె

112018606

సన్యాసమే మేలని చెప్పవచ్చును. ఒకానొక సమయము లోపల రాజగోపాలాచారి అన్నాడు వినయ విధేయతలు, ఆధ్యాత్మిక భావములు అభివృద్ధి పరచి బోధించని చదువుల కంటె కూడను చదువు లేని వాడే చాలా ఉత్తముడని చెప్పాడు. ఈ నాడు విద్యావిహీనులైన మూర్ఖుల కంటె విద్యావంతులైన దుష్టులే అధికముగా కనుపిస్తున్నారు. ఇప్పుడు లోకములో మీకందరికి కూడను తెలుసు. హైజాకర్లుగా వుంటున్నారు; కిడ్నాపర్సుగా వుంటున్నారు, డెకాయిట్సుగా బయలు దేరుతున్నారు. వీరందరు ఎవరు చదువు లేనివారా కాదే బాగా చదువుకున్నవారే. కనుక అందరూ విద్యావంతులు యిలా చేయటం లేదు. అందరు విద్యావిహీనులు అలా వుండటం లేదు. ఈ విద్యావిధానము లోపల యీ విధమైన నైతిక ఆధ్యాత్మిక, ధార్మికములు లేకపోవటమే యీ విధమైన అనర్థములకు మూల కారణము. ఈ నాడు యాంత్రికముగా education జరిగి పోతున్నది గానీ దీనిలో చైతన్యముగాని, నైపుణ్యముగాని యే మాత్రం కన్పించటం లేదు. ఆ విధముగా వుంటూ వుండకూడదు విద్యావిధానము. మన భావములో, మన హృదయములో, మన రక్తములో కూడ యిది పవిత్ర భావముతో ప్రవేశించాలి.

ఈ నాడు విద్యావిధానము ఒక పవిత్రమైన బాధ్యతగా తీసుకోటం లేదు. నేను లెక్చరర్ గా వుండినంత వరకు యిది నా బాధ్యత తరువాత వాళ్ళ వాళ్ళ యిష్టం దీనిలో నాకేమి సంబంధము లేదు అని యీ విధముగా యేమాత్రం అలక్ష్యము చేయరాదు. జీతం కోసం నేను పని చేస్తున్నాను అనే భావము అధ్యాపకులకు హృదయంలో పోయి జీవితం కోసం నేను దీనిలో ప్రవేశింప బడ్డానని భావించాలి. కనుక అధ్యాపకుల లోపల యీ పవిత్ర భావములు అభివృద్ధి అయినప్పుడే, విశాల హృదయములు అభివృద్ధి అయినప్పుడే ఎంతైనా మనము దేశమునకు ఉపకారం చేయవచ్చు. ఇంతే కాక విద్యార్థుల యొక్క భవిష్యత్తును కూడ కొంత అర్థము చేసుకోవాలి. ఈ నాడు ప్రభుత్వము యొక్క వత్తిడి చేతను, సమాజము యొక్క వత్తిడి చేతను విద్యాసంస్థల లోపల వందలకు వందలకు విద్యార్థులను చేర్చుకుంటూ వస్తున్నారు. తద్వారా సరైన standard వారికి వుండటం లేదు. మన యొక్క విద్యాసంస్థలలో మాత్రం అవసరమైతే రెండు సెక్షనులు పెట్టుకోవాలి గాని అధికముగా విద్యార్థులు వుండరాదు. ఒక్కొక్క సెక్షనులో 30-40 మందే పిల్లలుండాలి. కాని 60 లేక 80 మందిని గొర్లను తోలినట్లు తోలకూడదు. తక్కువ మంది వుంటే క్వాలిటీ ఎక్కువగా అభివృద్ధి చేయవచ్చు. క్వాంటిటీ పెరగటం వల్ల క్వాలిటీ తగ్గిపోతుంది. తెలుగులో చెప్తా వుంటారు. మంది పెరిగే కొద్దీ మజ్జిగ పల్చన అయిపోతుంది. అదే విధముగా మనము విద్యార్థులు అధికముగా వుండాలని ఆశించనక్కర లేదు. తక్కువ మందిని పెట్టుకొని ఎక్కువగా వారితో పని చేయించాలి. ముఖ్యముగా మనము విద్యార్థులకు మనపైన పవిత్రమైన భావము, స్వాతంత్ర్యము, విశ్వాసము వచ్చేటట్లుగా మనము చేసుకోవాలి. ఆ విధమైన విశ్వాసము, ప్రేమ మనపైన లేకుండా పోయినట్లైతే మనము ఎన్ని విధముల శ్రమపడి కూడను ప్రయోజనము వుండదు. ఈ ప్రేమ, నమ్మకములు యే విధముగా కలుగుతాయి. మంచి మాటలతో

సరియైన సలహాలతో సమయం వచ్చినప్పుడు దానిని పరిష్కారం చేసే ambulance తో వాళ్ళని సంతృప్తి పరచినప్పుడు విశ్వాసము, ప్రేమ, నమ్మకము కలుగుతుంది. సకాలములో వారి problems తీర్చివేయాలి. సార్ నాకొక problem వచ్చిందంటే not now, tomorrow, go అంటే వానికి depression వస్తుంది. మనకు ఎన్నిపనులున్నప్పటికిని మన కుటుంబ సమస్యలు ఎన్ని వున్నప్పటికిని వారి సమస్యను అప్పటి కప్పుడే తీర్చాలి. Family problems లేని వ్యక్తులు లోకంలోనే లేరు. అందరికీ వుంటున్నాయి. ఏదో కొంచెం quantity difference వుండ వచ్చు కాని quality same. అంతా ఒకే quality గా వుంటుంటాయి. కనుక మన problems లోపల యిదొక కొత్త problem గా మనము అభివృద్ధి చేయరాదు. ఈ problem తీరితే మన problem కూడను కొంతవరకు చల్లబడుతుంది. కనుక మనము అధ్యాపకులుగా వున్నప్పుడు విద్యార్థుల problem ప్రధానమైన లక్ష్యములో వుంటుండాలి. అది మనం తీర్చినప్పుడు మన problem కూడను చాలా మటుకు తగ్గిపోతుంది. మనము నిత్యజీవితములో సహజమైన విషయాలలోపల సన్నిహితమైన రీతిలో విద్యార్థులతో వ్యవహరించాలి.

ఇంతే కాకుండా ఒక్కొక్క subject లోపల ఒక్క విషయాన్ని మనము బోధిస్తూ వుంటాము. Physics వుంది. chemistry వుంది. కేవలం వాటికి సంబంధించిన విషయాలే అధికముగా బోధించటం మంచిది కాదు. దానితో నైతిక ఆధ్యాత్మిక విలువలు జోడించి వారికి బోధించాలి. కొన్ని కొటేషన్సు వుంటాయి. ఈ పాశ్చాత్యుల యొక్క కొటేషన్లతో మనకు పనిలేదు. మన భారతీయుల నిత్యజీవితములో వున్న కొటేషన్లు యెన్నో వున్నాయి. దాని ద్వారా యీ పిల్లలకు నైతిక విషయాన్ని అభివృద్ధి పరచాలి. పదార్థ విజ్ఞానములో పరార్థమును కూడా ప్రవేశపెట్టాలి. ఆర్థిక విషయంలో కూడా కొంతవరకు ఆస్తిక విషయాన్ని చేర్చాలి. వృక్షశాస్త్రము లోపల కొంతవరకు జీవితవృక్షాన్ని కూడా అందులో యిమడ్చాలి. రసాయనిక శాస్త్రం లోపల మన జీవిత రసాన్ని చేర్చాలి. దీనినే ఉపనిషత్తులు రసోవైసః అన్నారు. మనదంతా రసమే. దీని వలననే ఉపనిషత్తుల యందుగాని, వేదములందుగాని మనలో వున్న రసానికి అంగీరస అని పేరుపెడుతూ వచ్చారు. అంగీరసః అనగా మన అంగ అంగములందు రసస్వరూపుడైనవాడు భగవంతుడు అని అంతరార్థము.

తల్లితండ్రులను గౌరవించే విషయము వాళ్ళకి బోధించాలి. మన దేహమంతా తల్లితండ్రుల యొక్క ప్రతీ అంగము నుండి వచ్చినదే. తల్లితండ్రుల యొక్క ప్రతీ blood cell కూడా మనలో ప్రవేశించింది. మన కన్నులు తల్లితండ్రుల కన్నులై వుంటున్నాయి. మన చెవులు తల్లితండ్రుల చెవులై వుంటున్నాయి. అదే విధముగనే మనదేహములో వున్న సర్వాంగములు కూడను తల్లితండ్రుల అంగములే కనుక, యీ అంగములు వారి ప్రతిబింబములే కనుక వారిని ప్రసన్నులను గావించుకునే రీతిలో మనం కొంతవరకు ప్రయత్నించాలి. ఈనాడు తల్లితండ్రులనే

112018608

గౌరవించలేని విద్యార్థులుగా తయారౌతున్నారు. కారణము యిలాంటి రహస్యాన్ని వారికి తెలిపేవారు లేకపోవటమే. కనుక మన head, మన food, మన blood అంతా parents gift. కనుక వారి దానినే మనం అనుభవిస్తూ వారినే ఆనందపెట్టలేకపోయిన యింక విద్య యొక్క విశిష్టత యేమున్నది. వారికి చక్కగా చెప్పాలి. ఈనాడు నీవు పెద్దవాడివి అయివుండవచ్చు. ఎంత పెద్దవాడైనా తల్లితండ్రులకు కొడుకే గాని పెద్దవాడు కాదు కదా! ఈనాడు నీ తల్లితండ్రులను నీవు గౌరవించినప్పుడే వాళ్లను ప్రసన్నులను చేసినప్పుడే రేపటి దినము నీ బిడ్డలు నిన్ను గౌరవిస్తారు. నీ బిడ్డలు నిన్ను ప్రసన్నులను గావిస్తారు. కనుక యీనాడు అధ్యాపకులు ఎలావుండాలంటే తమ దోషములను తమద్వారానే పరిహారము గావించుకునే విద్యార్థులుగా తయారు చేయాలి. ఆవిధముగా చేసినప్పుడే విద్యార్థులు ఆదర్శవంతమైన విద్యార్థులుగా తయారౌతారు. మన అధ్యాపకులంతా ప్రధానంగా గుర్తించవలసినది తమ సబ్జక్ట్సుతోపాటు నైతిక, ధార్మిక, ఆధ్యాత్మిక విషయాన్ని కూడా జోడించటానికి తగిన కృషి చేయాలి. పిల్లలలో ఆవేశాలు, ఉద్రేకాలు రాకుండా చూసుకోవాలి. ఈ ఉద్రేకాలు వస్తే వారిని వారే మరచిపోతారు పిల్లలు. కనుక అలాంటి పరిస్థితికి వారిని గొనిపోరాదు.

మన అధ్యాపకులు ముఖ్యంగా యీ యొక్క విద్యాసంస్థయొక్క వ్యాపార రంగము కాదనే సత్యాన్ని గుర్తించాలి. అనేక ప్రవేటు కాలేజీలంతా యీడ ఒక వృత్తిని ఆధారము చేసుకొని ఒకవిధమైన వ్యాపార రంగముగా చేసుకుంటున్నారు. కాని మన విద్యాసంస్థ యీ వుద్దేశ్యముతో స్థాపించినది కాదు. బాలబాలికలను పవిత్రమైన ఆదర్శమూర్తులుగా తయారు చేసి దేశం నలుమూలలా పంపి యీ దేశములో వున్న అక్రమాలను, అనాచారములను, అశాంతిని నిర్మూలము గావించాలనే పవిత్రమైన హృదయముతో ప్రారంభించాము. నా ఉద్దేశ్యము ప్రతి విద్యార్థి ఒక వివేకానందుడుగా తయారు కావాలి. అలాంటి వివేకానందులను తయారు చేయాలంటే మీరంతా కూడను రామకృష్ణ పరమహంసలుగా వుంటుండాలి. అంత స్థాయిలో లేకపోయినా కూడను ఏకించిత్తైనా అలాంటి భావములు మన హృదయములో స్థాపించుకోవాలి. ఇదంతా ఒక ఆధ్యాత్మిక సంస్థగా మీరు భావించుకోవాలి. ఆధ్యాత్మికమే లేకపోతే యీ చదువులంతా కేవలము పనికిరాని చదువులుగా వుంటాయి. ఈనాడు బయటి సంస్థలన్నీ కూడను యీ ఆధ్యాత్మిక సంబంధం లేకపోవటం చేతనే అనేకవిధములైన అల్లకల్లోలములకంతా గురి అవుతున్నాయి. ఈనాడు ప్రభుత్వము కూడను గుర్తించుటకు ప్రయత్నిస్తున్నది. మానవత అంటే యేమిటో వాళ్లకు అర్థము కావటం లేదు. కేవలం ఆకారాన్ని చూచి మానవుడనుకుంటున్నాడే గానీ వాని యొక్క ప్రవర్తనను గుర్తించటానికి యే విధమైన ప్రయత్నము చేయుటము లేదు. నేను మానవుడను. నాది మానవజాతి. నేను మానవత్వంలో వున్నాను అని మాత్రం చెబుతున్నాడు గాని యీ మానవుడు అనే పదానికి అర్థం తెలియని వారు చాలా మంది వున్నారు. యీ మానవత్వానికి అర్థం తెలిసినప్పుడే మానవజాతి అని చెప్పటానికి వీలుంది.

112018609

ఆకారం ఆధారం చేసుకుని నేనొక మానవుడని చెప్పుకోకూడదు. నిత్యానిత్యవిషయ పరిశీలనా శక్తి మానవత్వములో చాలా అవసరము. అదే మనలో వుండిన బుద్ధియొక్క చురుకుదనము. ఇది నీతి నియమాదులతో కూడినదిగా వుంటుండాలి. ఇంతేకాదు వినయ విధేయతలతో దీనిని సంపూర్ణము చేయాలి. ఈ క్వాలిటీస్ మనం అభివృద్ధి చేసుకున్నప్పుడే సరైన మానవత్వం మనం గుర్తించుకోటానికి వీలవుతుంది. మనము పిల్లలకు యీ విధమైనవి సమయము చిక్కినప్పుడల్లా బోధించటానికి ప్రయత్నించాలి.

అధ్యాపకులారా! మీరు సాధ్యమైనంతవరకు, మీ శక్తి సామర్థ్యములుండినంత వరకు దుర్వినియోగం చేయకుండా బోధన చేస్తున్నారు. అది మాకు చాలా సంతృప్తిగానే వుంటున్నది కానీ యింకా దీనిని అభివృద్ధి పరచి యింకా సరైన ఉత్సాహముతో పిల్లలను అభివృద్ధిపరచటానికి కృషి చేయాలి. పిల్లలకు ఆధ్యాత్మిక విషయాన్ని ఎక్కువగా బోధించటంవల్ల వారి భవిష్యత్తు యేమవుతుందో అనే భయానికి మీరు యేమాత్రం అవకాశమును యివ్వకండి. అంతత్వరగా వారు సన్యాసులుగా మారే స్వభావము కాదు. మనం బోధనలు చేయక పోయినా కూడా సన్యాసులుగా మారే మహనీయులు ఎంతమందో వుంటూ వుంటారు. ఎంత చేసినా కూడా బండవలె, గుండువలె వుంటుండి మారని మనుష్యులు యెంతో మంది వుంటున్నారు. ఇది కేవలం బయటినుండి ప్రవేశపెట్టేది కాదు. అది హృదయమునుండి అభివృద్ధి కావాలి. అట్టి వారికే యిలాంటి మహాప్రాప్తి జరుగుతుంది కాని అందరికి బోధించినంత మాత్రమునే సన్యాసులై కూర్చోరు. ఖిన్న జన్మాంతర పుణ్యము చేతనో వారికిలాంటి మహాప్రాప్తి రావచ్చును. కనుక మీరు యేమాత్రం కూడను సందేహించకుండ వారికి మధ్యమధ్య యీ ఆధ్యాత్మిక నైతిక విషయములను చక్కగా బోధించాలి. అదే నిజమైన చదువు.

హిరణ్యకశిపుడు ప్రహ్లాదుని పిలిచాడు. నాయనా! ఏ యే వేదములు, ఏ ఉపనిషత్తులు, ఏ శాస్త్రములు పఠించావో ఒక చిన్న శ్లోకములో చెప్పమన్నాడు.

చదివించిరి నను గురువులు
చదివితి ధర్మార్థముఖ్యశాస్త్రంబులునే
చదివినవి కలవు పెక్కులు
చదువులలో మర్మమెల్ల చదివితి తండ్రీ!

ఏదీ నాయనా! ఒక్క పదము చెప్పు అన్నాడు తండ్రి. ఓం నమో నారాయణాయ అన్నాడు. అతను మండి పడ్డాడు. ఇది యేమి చదువురా? ఇది నిజమైన చదువు అవుతుందా? వేదశాస్త్ర యితిహాసపురాణములను సరైన రీతిలో ఆచరణారూపమైన ప్రచారమును సల్పకోకుండా ఏదో నారాయణా నారాయణా అనటం యిది సరైన చదువా అన్నాడు. అప్పుడు చెప్పాడు ప్రహ్లాదుడు. సర్వశాస్త్రముల సారము, సర్వమతముల యొక్క కలకము, సర్వమార్గముల యొక్క గమ్యము, సర్వతత్వముల యొక్క

సారము నారాయణ అన్నారు. దీనికంటె మించినది లేదన్నారు. అందువలననే ఆ చార్యులలో యిద్దరుంటున్నారు లోకములో. భీష్మాచారి, ద్రోణాచారి. భీష్మాచారి. ఇతను ప్రారంభమునందే పవిత్రుడై చరిత్రను గుర్తించి దివ్యత్వాన్ని భజించి, అనుభవించి ఆనందాన్ని గ్రోలినవాడు. ఎల్లనగా పాలను మథించి వెన్నగా తీసుకొని వేరుగా పెట్టుకున్నారు. ఇతను యీ వెన్నను తరువాత నీళ్లలో కలిపాడు. కానీ ఆనీటితో యీ యొక్క వెన్న కలువలేదు. ద్రోణాచార్యుడు. యితను ముందుగానే పాలను తీసుకుపోయి నీళ్లలో కలిపాడు. నీళ్లలో పాలు కలిపితే పాలు ప్రత్యేకముగా యింకరావు. అదే విధముగా యీ సంసారమనే సాగరములో చేరిపోయాడు ద్రోణాచార్యుడు. ఈ సంసారమనే సాగరములో పడక మునుపే తాను ప్రత్యేకమైన పరమహంసగా తయారైనాడు భీష్మాచార్యుడు. కనుక ఆ చార్యుల యిద్దరిలోపల కూడను ఒకరు సంసారములో ప్రవేశించి తరువాత వారికి బోధించటానికి పోవటము. అందువలననే ఎంత గుణవంతుడు, ఎంత విద్యావంతుడు, ఎంత బలవంతుడు, ఎంత శౌర్యవంతుడు అయినప్పటికిని 'అశ్వత్థామ హతః కుంజరః' అనగానే కూలిపోయినాడు ద్రోణాచార్యుడు. ఈ మమకారముతో, యీ మమతతో కూడిన హృదయము ద్రోణాచార్యునిది. భీష్ముడు అలాకాదు. తను శరతల్పముపైన పరుండినప్పటికిని, తన దేహమందలి రక్తమంతా ప్రవహించినప్పటికిని ఏబడి ఆరు దినములు కేవలము శాంతి పర్వమును బోధించుకుంటూ శాంతజీవితుడై జీవించుకుంటూ వచ్చాడు. కష్టములందు, దుఃఖములందు, విచారములందు, బాధలయందు ప్రశాంత చిత్తము ననుభవించినవాడు భీష్మాచార్యుడు. కించిత్ బాధ వస్తే కృంగిపోయేవాడు ద్రోణాచార్యుడు. ఈ యిరువురి ఆచార్యులలో వుండిన భేదమును గుర్తించుకోండి.

ధర్మసూత్రాన్ని పూర్తిగా గుర్తించిన ప్రభువులకు మాత్రమే యీ పవిత్రమైన భావములు అర్థమవుతూ వుంటాయి. ఎలాంటి పరిస్థితియందు సహనము, సహనము, సహనము. ఈ సహనాన్ని మనము అభివృద్ధి పరచుకోవాలి. ధర్మజునకు అనేక విధములైన కష్టములు వెంటాడినాయి. నిండుసభలో భార్యను పరాభవము గావించినారు. ఆకులలములు మేసి అడవులలో సంచరించారు. ఏకచ్ఛత్రాధిపత్యాన్ని ఏలవలసిన ధర్మజుడు అరణ్యములలో కాలాన్ని కఠినమైన రీతిలో గడుపుతూ వచ్చాడు. అట్టి సమయమున కూడను శాంతతను కాపాడుకుంటూ వచ్చాడు. ఈ శాంతమే ప్రధానమైన ధర్మరూపాన్ని ధరించింది. ఈ సహనమే సరైన ధర్మము. క్షణక్షణము కూడా మనము ఒకవిధమైన చిట్ ఫట్ అని ఎగురుతూ వుండటానికి ప్రయత్నించకూడదు. దీనిని సరైన రీతిలో మనము అదుపులో పెట్టుకోవాలి. ఒకానొక సమయములో ధర్మజుడు తన సోదరులతో కలసి అడవిలో సంచరిస్తూ వచ్చాడు. అధికంగా దాహం వేసింది. ధర్మజుడు ముందు అడుగు వేయలేక పోయాడు. అక్కడే ఒక వృక్షము క్రింద కూర్చున్నాడు. మొదట సహదేవుని పంపించాడు. నాయనా యీ పరిసర ప్రాంతములో యెద్దైనా కించిత్ జలము లభిస్తుందేమో తీసుకుని రమ్మన్నాడు. పోయిన సహదేవుడు తిరిగి రాలేదు. తిరిగి నకులుని పంపించాడు. నకులుడు కూడను తిరిగిరాలేదు. భీముని పంపించాడు. భీముడు

కూడను తిరిగి రాలేదు. అర్జునుని పంపించాడు. అర్జునుడు కూడా తిరిగి రాలేదు. ఏమైపోయినారో అని చెప్పి దాహం మరచి పోయాడు. ఈ దాహం బాధ పూర్తిగా పోయింది పాపం. సోదరులు ఏమైపోయినారో అనే బాధ అధికమై పోయింది. ఈ సోదరులపై వుండిన మమత్వము చేతను, అభిమానము చేతను ఎక్కడ లేని బలము వచ్చింది శరీరానికి. వెతుకుతూ వెతుకుతూ వెళ్ళాడు పాపం. ఒక కొలను ప్రక్క యీ నలుగురు కూడను మృత దేహములై పడి వున్నారు. భరించలేని బాధను అనుభవించాడు ధర్మజుడు. ఈ విధముగా దుఃఖము ననుభవిస్తున్న ధర్మజుని చూచి అశరీర వాణి కొన్ని ప్రశ్నలు వేస్తూ వచ్చింది. అవే యక్షప్రశ్నలు. ధర్మజా! ఎవరి నిమిత్తమై నీవు దుఃఖిస్తున్నావు అని ప్రశ్నించాడు యక్షుడు. నా యీ ప్రియసోదరులను ఎవరు మృతి చెందించారు? వీరికీగతి పట్టటానికి కారణమెవరు? అని ప్రశ్నించాడు ధర్మజుడు. యక్షుడు చెప్పాడు నేనే దీనికి కారకుడనని. ఎందుకోసం నీవీ విధముగా వీరిని చేశావని తిరిగి ధర్మజుడు ప్రశ్నించాడు. నాయొక్క పద్ధతి యిది. నాకొలను లో నీరు త్రాగటానికి వచ్చిన ప్రతి వ్యక్తిని కొన్ని ప్రశ్నలు వేయటం యీ ప్రశ్నలకు జవాబు సరిగా చెప్పిరా వారికి తగిన అనుగ్రహాన్ని అందిస్తుంటాను. నీవు కూడను నా ప్రశ్నలకు సరైన జవాబును అందించి తదుపరి విచారించటానికి ప్రయత్నించమన్నారు యక్షుడు. ఈ యక్షుడు వేసిన ప్రశ్నలన్నింటికి చక్కగా జవాబు చెప్పాడు ధర్మజుడు. కారణం హృదయము ధర్మమయము. ఈ ధర్మము లోపల పవిత్రమైన భావములంతా స్పష్టంగా వస్తుంటాయి. ఇవి నేర్చిన విద్యలు కావు. ఇవి కూర్చిన విద్యలు కావు. హృదయము నుండి ఆవిర్భవించిన విద్యలు. అప్పుడు ధర్మజుడిచ్చిన జవాబులకు యక్షుడు మెచ్చి అయ్యా ధర్మజా మున్ముందు మహాభారత యుద్ధం రాబోతూ వున్నది. ఇందులో నీకు ఎవరు ప్రధానమో నీవు కోరుకో వారిని నేను బ్రైష్ యిస్తాను అన్నాడు. ధర్మజుని యొక్క విశాలమైన హృదయము. ఇదియే విద్యల యొక్క నిజమైన సారము. యోచించాడు. యక్షా! నాకు (నకులుని) సహదేవుని అందించమన్నారు. అప్పుడు యక్షుడు ఆశ్చర్యపడ్డాడు. రాబోయేది మహాభారత యుద్ధము. మహాపరాక్రమవంతులైన భీముని, అర్జునుని కోరుకోకుండా చిన్నవాడైన సహదేవుని ఎందుకు కోరుకున్నావు అని యక్షుడు ప్రశ్నించాడు. యక్షా! నాకు యుద్ధము ప్రధానము కాదు. చావులు ప్రధానం కాదు. ధర్మము నాకు ఆధారము. జయాపజయములు మానవుని యొక్క స్వభావములు. కష్టములే లేకపోతే మానవత్వము వికసించదు. అన్నింటి యందు కూడను ధర్మసూత్రమే నాకు ప్రధానమైన బ్రహ్మసూత్రము. నాతల్లికి పుట్టిన వారము మేము ముగ్గురం కుంతీదేవికి. ధర్మజ, భీమ, అర్జున నారెండవ తల్లియైన మాద్రికి పుట్టిన వారు నకుల సహదేవులు ఆమె మమ్ములను ఎన్నివిధములుగనో ప్రేమించింది. ఆమె బిడ్డలను నాతల్లికి యిచ్చి అమ్మా నీ స్వాధీనము చేస్తున్నానని చెప్పి వదులుకుంది. ఈనాడు నా తల్లి నాదగ్గర లేదు. నాతల్లికిచ్చిన మాటను నేను తప్పించకుండా చూచుకోవాలి. కుంతికి పుట్టిన వారిలో నేనొక్కడను వుంటున్నాను.

మాద్రికి పుట్టిన వారిలో ఒక్కడుండుండాలి. అదే నా యొక్క ఆశ. ఈ విశాలమైన ధర్మసూత్రాన్ని గుర్తించి న యక్షుడు ధర్మజా! నీ హృదయం పవిత్రమైనది. నకులునికే కూడా నేను ప్రాణం ఇస్తున్నాను. తీసుకు పొమ్మన్నాడు. చూడండి ధర్మంలోపల ఒక్కదానికి మనం ప్రయత్నం చేస్తే అనేకము మనకు ప్రాప్తిస్తుంటాయి.

ధర్మజుడు చదువుకొనే సమయంలో యేవిధముగా చదువుకున్నాడో తెలుసా? ద్రోణాచార్యుడు యీ ధర్మజునికి విద్యలు చెప్పే సమయములోపల సత్యం, శాంతం అని బోధిస్తూ వచ్చాడు. ఈ రెండింటి యందు ఐదు మంది సత్యంలో పాస్ అయిపోయినారు. సత్యం అనే క్లాసులో వాళ్లు పాస్ కావటం చేత వాళ్లు ఉన్నత క్లాసుకు వెళ్లిపోయారు. రెండవ క్లాసు శాంతం. ఈ శాంతంలో కూడను భీముడు, అర్జునుడు, నకులుడు, సహదేవుడు ఫస్టుక్లాసులో పాస్ అయ్యారు. కానీ ధర్మజుడు ఫెయిల్ అవుతూ వచ్చాడు. ఎన్నో విధాలుగా ద్రోణుడు చెబుతూ వచ్చాడు. అయ్యా నీవు జ్యేష్ట పుత్రుడవు. రేపటి దినము చక్రవర్తి కావలసిన వాడవు. నీవే విద్యలో యీ విధముగా వెనక పడితే రేపటి దినము నీ తండ్రికి యేవిధముగా ముఖము చూపించాలి అని అనేక విధములుగా రాత్రి పగలు అర్ధరాత్రి సమయములో అతనికి బోధిస్తూ వచ్చాడు. ఈ ద్రోణాచార్యునకు కోపం వచ్చింది. తన చేతిలో వున్న కర్రతో బాగా కొట్టాడు. ఈ కొట్టిన స్థలములో రక్తము ప్రవహించుకుంటూ వచ్చింది. కన్నులు మూసుకున్నాడు దానిని భరించుకుంటూ వచ్చాడు. మళ్లీ ఆ పుండుపైనే మరొక దెబ్బ వేసేటప్పటికి సార్! నేనింకా నేనింకా నేర్చుకోలేదన్నాడు ధర్మజుడు. నేర్చుకోలు మంటే యేమిటది. శాంతమంటే కేవలము పాఠాలతో వచ్చేది, పదములతో బోధించేది కాదు. తన కష్టములలో చాలా వరకు శాంతంగా వున్నాడు. ఆ పుండు పైననే కొట్టాడు. కాని శాంతంగా వున్నాడు మరల కొంతసేపు తరువాత అదే పుండుపైన కొట్టేటప్పటికి ఆ శాంతం పోయింది. కాబట్టి నేనింకా నేర్చుకోలేదన్నాడు. తన యొక్క నిత్యజీవితములో, స్వానుభవములో నిరూపించే విద్య ధర్మజుని విద్య. కాబట్టి ఆ విధముగా నేర్చుకొనేది శాంతమంటే. మన జీవితములో ఎన్ని కష్టములు ఎన్ని దుఃఖములు, ఎన్ని విచారములు దానిని భరించుకొని, సహించుకొని వానిని సాధించటానికి తగిన కృషి చేయుటయే సరైన శాంతము.

నారదుడు కూడా యీ శాంతాన్ని నేర్చుకున్నాడు పాపం. వంద సంవత్సరములు హిమాలయములలో కూర్చుని నేను శాంతం నేర్చుకున్నానని వచ్చాడట నారాయణుని దగ్గరకు. 'ఏమి నారదా! ఇన్ని సంవత్సరములు నీవెక్కడా కన్పించలేదే' అని ప్రశ్నించాడు నారాయణుడు. 'స్వామీ! నేను మహాతపస్సులో కూర్చున్నాను యీ నూరు వర్షములు' అన్నాడు. దేనికోసము తపస్సు చేశావన్నాడు. శాంతిని సాధించే కోసమై తపస్సు చేశానన్నాడు. నారాయణుడు చెప్ప ప్రారంభించాడు. 'నారదా! నీవు శాంతాన్ని జయించావా?' అని అడిగాడు. 'అవును స్వామీ! నేను

తప్పక శాంతాన్ని జయించాను అని శాంతంగా చెప్పాడు. మళ్ళీ నారాయణుడు నారదా! నీవు శాంతాన్ని సాధించావా?' అన్నాడు. అవును స్వామి సాధించానన్నారు. నారదా! నీవు శాంతాన్ని సాధించావా? అన్నాడు తిరిగి. సాధించానంటె అని కొంచెం కోపంగా జవాబిచ్చాడు. ఈ విధముగా అనేక పర్యాయములు సాధించావా సాధించావా అనేటప్పటికి యితనికి శాంతం పోయింది. పోయి ఒక విధమైన ఉద్రేకం వచ్చింది. నారదా! నూరు సంవత్సరములు తపస్సు చేసి యిదా నీవు సాధించటము. కాదు. కాదు. ఎలాంటి సందర్భమునందైనా, ఎలాంటి సమయమందైన, ఎలాంటి పరిస్థితియందైనా శాంతంగా వుంటుండాలి. కనుక ఆనాటి చదువులంతా నిత్యజీవితము లోపల general knowledge, commonsense గా వస్తూ వచ్చాయి. కాని యీనాడు దాంట్లో ఒక subject ని మాత్రమే మనం చదువుతూ పోతుంటె ఆ subject పైననే concentrate చేస్తున్నాంగాని నిత్య జీవితములో అవసరమైన వాటిపైన మనమే మాత్రం లక్ష్యం చేయటం లేదు. కనుక యీ subject మన నిత్యజీవితానికి అవసరమైనది కాదు. ఏదో జీవనోపాధికి అవసరమైనది. నిత్య జీవితానికి సంబంధించిన విద్యలు మనం ఎన్నో నేర్చుకోవలసి వున్నాయి. కానీ వాటిలో remarks వచ్చి క్లాసులో marks వస్తే దాని ప్రయోజనమేమిటి!

ఈ కెమిస్ట్రీ టీచర్సంతా చెబుతూవుంటారు. హైడ్రోజన్ ఆక్సిజన్ రెండూ కలుపుతే water అవుతూ వుంటుందని. కానీ మా టీచరు యిట్లా చెప్పాడని భోజనానికి వచ్చినప్పుడు హైడ్రోజన్, ఆక్సిజన్ కలుపుకుంటాడా. కాదే. సహజమైన జలాన్ని తెచ్చుకొని త్రాగుతాడు. కనుక మనం క్లాసులో నేర్చుకొనేది ఒకటి. దాని సత్యాన్ని గుర్తించి నిత్యజీవితము లోపల సహజముగా అనుభవించేది మరొకటి. కనుక బాహ్యప్రపంచము లోపల మనం తెలుసుకోవలసినది కూడను మనం చూడవలసినవి ఎన్నో వుంటున్నాయి. వీనిని నేర్చుకోవలసిందే. దీనిని ఆధారముగా చేసుకొని మనం సహజంగా అనుభవించటానికి ప్రయత్నించాలి. కనుక మన విద్యార్థులకు subjects కు సంబంధించిన విషయాలు చెబుతూ నిత్యజీవితానికి అవసరమైన విషయాల లోపల యే విధమైన General knowledge ని పెంచుకోవాలి, ఏ విధమైన నీతి నిజాయతీల లోపల మన జీవితాన్ని అంకితం గావించుకోవాలి అనే విషయాన్ని కూడా కొంతవరకు చెప్పి బోధించాలి. కొన్ని నేర్చుకోటంవలన general knowledge కూడా క్రమక్రమేణా general knowledge కూడా క్రమక్రమేణా తరిగిపోతుంది. మీకందరికి తెలుసు మన ప్రశాంతినిలయములో కామావధాని వుంటున్నాడు. ఆయన తెల్లవారినది మొదలు రాత్రివరకు వేదాధ్యయనము చేయటమే అతని లక్ష్యము. ఇప్పుడు 89 సంవత్సరము లైపోయింది. తాను పుట్టిన పుటి నుండి నేటివరకు కూడను తెల్లవారినది మొదలు రాత్రివరకు వేదాన్ని అధ్యయనం చేయటమే కాని లౌకిక విషయములలో ఏమీ తెలియదతనికి పాపం. ఏమి కామావధాని! ద్రౌపది ఎవరు ద్రౌపది భర్తలెవరు అంటే కృష్ణ

పాంచాలి అంటే అర్థమేమంటే ఆమెకు పంచ అంగములున్నాయి కనుక పాంచాలి అంటాడు. అంత మూర్ఖత్వముగా వుంటాడు పాపం. చదువులంటే ఆరకముగా పోకూడదు. కొంతవరకు లౌకిక జగత్తునందు, భౌతికం, లౌకికం, ధార్మికం, ఆధ్యాత్మికం యీ విధముగా అన్నింటి యందు సమన్వయమై నడిగా వుంటుండాలి.

ఈనాడు భౌతిక, లౌకిక విషయముల లోపల యీ సైంటిస్టులు చాలా వున్నతస్థితికి పోతున్నారు కాని మానవత్వములో వున్న దివ్యత్వాన్ని కించిత్తైనను గుర్తించటానికి ప్రయత్నించటం లేదు. వాళ్లలో కూడను General Knowledge క్రమక్రమేణా క్షీణం అవుతోంది. దాని వలననే జగత్తులోపల అనేక విధములైన సమస్యలు అధికమై పోతున్నాయి. ఒక విధమైన Common Sense ని అక్కడ ప్రత్యేకముగా అభివృద్ధి పరచటం లేదు. ఒక చిన్న ఉదాహరణము. రెండు నెలల ముందుగా మెక్సికో లోపల భూకంపము వచ్చింది. ఇలా భూకంపము రావటానికి కారణం ఏమిటి? ఈ oil కోసమని యీ సైంటిస్టులు, యీ యింజనీర్లు, యీ విద్వాంసులు భూమిలోపల త్రవ్వుకుంటూ, త్రవ్వుకుంటూ వెళ్లటం వలన లోపల hollow అయిపోయింది. భూమి ఒక గోళము వంటిది. దీని balance కి యే విధమైన మార్పు రాకూడదు. రేపటి దినము సంక్రమణము. ఈ సంక్రమణమంటే యేమిటి! సూర్యుడు మకర రేఖపైన ప్రవేశిస్తున్నాడు. దీని అంతరార్థము గుర్తించాలి. భూమి తన చుట్టూ తాను తిరుగుతూ సూర్యుని చుట్టూ తిరుగుతూ వుంటుంది. ఇది సూర్యుని చుట్టూ తిరిగేటప్పటికి ఒక సంవత్సరము పడుతుంది. ఆ విధముగా సరైన స్థితిలో భూమి తిరిగిందంటే పగలు ఎంతో రాత్రి అంతే సమకాలముగా వుంటుంది. కాని దీనికి పూర్వం పగలు తక్కువగా రాత్రి ఎక్కువగా వుండేది. రేపటి దినము నుండి పగలు ఎక్కువ రాత్రి తక్కువ అవుతుంది. దీనికి కారణమేమిటి అనగా భూమి సరియైన స్థితిలో చుట్టును పోతువుంటే దీనికి సమానమైన కాలమేర్పడుతుంది. కాని భూమి కొంచెం వంగి యిటు ఏటవాలుగా వుండటం చేత యీ వ్యత్యాసాలన్నీ ఏర్పడుతున్నాయి. అదే విధముగనే మెక్సికో లోపల భూమి లోపలంతా తొల్లి చేసిపెట్టారు యీ ఆయిల్ కోసమని. పై తట్టు పెద్ద పెద్ద భవనాలకు కట్టిన వారు కూడను యింజనీర్లే. పైన కట్టే బిల్డింగుల పైన పైననే పోతున్నాయి వాళ్ల దృష్టి క్రిందికి పోవటం లేదు. క్రింద పోయే వారు క్రింద తొల్లి చేసుకుని పోతున్నారు కాని భూమి పైన వారు విచారించటము లేదు. ఇద్దరూ సైంటిస్టులే. ఒకరి బుద్ధి యిటు, ఒకరి బుద్ధి అటూ పోతుండాది. లోపల తొల్లి పైన భారము యిది ఎట్లా సాధ్యమవుతుంది. ఈ తొల్లి చేసినవాడూ సైంటిస్టే బిల్డింగులు కట్టిన వాడూ సైంటిస్టే. ముందూ వెనుక విచారం చేయకుండా పోవటం వల్లనే యీ విధమైన ప్రమాదాలకంతా గురి అవుతున్నారు. కేవలం ఒక narrow mind లో పోతున్నారు. విశాలమైండ్ లేదు. కనుక విద్యతో పాటు విశాలత కూడ వుండినప్పుడే యీ క్షేమం మనకు

మనకు ఏర్పడుతుంది. Ph.D పిల్లలంతా వుంటారు వాళ్ళు సరిగా గుర్తించుకోవాలి. భారతదేశములో తైలముగాని, పెట్రోలియంగాని, లోహములుగాని చాలా shortage వుండటం చేత ఎక్కడెక్కడో భూములలో పరిశోధనలు చేసి, మిషనులు వేసి వానిని అన్నివిధాలా తీస్తూ వస్తున్నారు. సృష్టిలో భూమిలో ఎక్కడెక్కడ ఏఏ ప్రాంతములో ఎంతెంత ప్రమాణం ఏఏ పదార్థము వుండాలో అంతంత వుండే తీరాలి. మన పొట్టలో కూడను అన్ని పదార్థములు ఎంతెంత వుండాలో అంతే వుండి తీరాలి. లేకపోతే ఏ పదార్థం కొంచెం తగ్గిపోయినా acid వచ్చి చేరిపోతుంది. అదే విధముగానే యీ భూమిలో ఏఏ ప్రదేశంలో ఏఏ రీతిలో ఎంతెంత వుండాలో అంతే వుంటే అప్పుడే అది balanced గా వుంటుంది. ఇప్పుడు భారతదేశము యొక్క సమస్యలు తీరాలని కేవలం narrow mind లో పోయి ఎక్కడుంటే అక్కడ ప్రవేశించి పెట్రోలు, ఆయిల్, యినుము తుత్తు నాగము అనేక విధములుగా తీస్తూ వున్నారు. ఒక్కొక్క జీవికి ఒక్కొక్కటి ఆహారంగా కూడా వుంటుంటాది. చిన్న చేపలు పెద్ద చేపలకి ఆహారంగా వుంటుంటాయి. అదే విధముగనే ఒకదాని కొకటి అభివృద్ధి పొందుతూ వుంటుంటాయి. ఈ నాడు సముద్రము లోపల కావలసినంత తైలం తీస్తున్నారు. కావలసినంత లోహమంతా తీస్తున్నారు. సంవత్సరమునకు తొంభై కోట్ల టన్నుల చేపలనంతా చంపేస్తున్నారు. ఈ సముద్రము లోపల కూడను కొంత balance తప్పిపోతున్నది. తద్వారా అనేక సమస్యలు రావటానికి అవకాశమంటున్నది. ఇప్పుడు కొన్ని కొన్ని ప్రాంతముల లోపల జలము యేమాత్రము మనకు లభించటం లేదు. ఇప్పుడు మనలో physics teachers వుంటున్నారు. ఎక్కడ చూచినా కూడను యీ నీటి సమస్యను తీర్చేవారుగా లేకపోతున్నారు. కేవలం మన క్లాసు రూములలో చెప్పటం వరకే కాదు. పల్లెలలో కొన్ని కొన్ని బావుల లోపల ఫ్లోరిన్ వుంటుంది. అందుచేత జనానికి కాళ్ళు, చేతులు bones వంగిపోతున్నాయి. ఈ ఫ్లోరిను లేకుండా చేసే విధానమేమిటని మన సైంటిస్టులు కొంతవరకు ప్రయత్నం చేయాలి. ఏఏ chemicals వేసి యీ నీటిని purify చేసి త్రాగటానికి అనుకూలంగా చేయాలి. ఈ నాడు ప్రతి యింటి లోపల కూడను sugar factory లు తయారౌతున్నాయి. లోపల insulin develop కాకుండా పోవటం చేత యీ sugar develop అవుతుంది. Human development లోపల మనం కొంతవరకు చేయవలసిన సేవగా వుంటుంటాది. ఈ విధమైన విశాల భావములు మనము పెంచుకుంటూ పోవాలి. ఈ విశాల భావములు పెంచుకోటమే కాకుండా యీనాడు మన ఆర్థిక పరిస్థితులు చాలావరకు దిగజారిపోతున్నాయి. ఈ ఆర్థిక సమస్య జగత్తునంతా కృంగదీస్తుందని అంటున్నాము. ఈ ఆర్థిక సమస్యవల్ల మనకు కలిగే లోపమేమీ లేదు. నైతిక, ఆధ్యాత్మిక తిరోగతిని మనం చక్కగా పురోగతి గావించినప్పుడే సరి అయిపోతుంది కాని లేకపోతే విద్యఅంతనూ అధోగతి పాలైపోతుంది.

112018616

ఇంతే కాకుండా యీ భూమిలోపల నీళ్ళు చిక్కకుండా పోవటానికి కారణమేమిటి యీ చిన్నచిన్న విషయాలు కూడను విద్యార్థులు చక్కగా గుర్తించుకొని వర్తించాలి. ఇప్పుడు వర్షం కురుస్తూ వుంది అతిక్రమ క్రమేణా నిదానంగా క్రిందికి దిగుతున్నది నీరు. ఒక సంవత్సరము క్రిందికి దిగిన నీటినంతా ఒక్కగంటలో పంపువేసి కొట్టేస్తున్నారు మన వాళ్ళు. క్రిందికి దిగటం చాలా slow గా వుంది బయటకు తీయటం చాలా speed గా వుంది. కనుక యీ రెండింటి యొక్క తారతమ్యాన్ని మనం చక్కగా గుర్తించుకొని దానిని సరైనరీతిలో వుపయోగపెట్టుకోవాలి. కనుక మీరు చక్కగా జ్ఞప్తి యందుంచుకోండి. ఇంకో 10, 20 సంవత్సరములలో రాయలసీమలో యెక్కడైనా గానీ నీరు చిక్కదు. అలాంటి పరిస్థితి బయలు దేరుతుంది. కారణమేమంటే యీ విచారణా శక్తి శూన్యమైన యీ గవర్నమెంటు ఎక్కడ చూసినా బోర్ వెల్ వేయిస్తోంది. ఎందుకు వాళ్ళకు ఓట్లు కావాలి. వారి తృప్తి కోసమని పల్లెలలో ఎక్కడం చూచినా బోరింగులు, బోరింగులు. కనుక యిలాంటివి నిత్యజీవితానికి సంబంధించిన విషయాలలో మన అధ్యాపకులంతా సరైన కృషి చేసి village development లోపల చాలావరకు పాల్గొనాలి. ఒక్కొక్క విద్యార్థిని మనం అభివృద్ధి చేయటంకాదు ఒక్కొక్కగ్రామాన్ని కూడా అభివృద్ధి చేయాలి.

కనుక యిలాంటి విషయాల లోపల మన అధ్యాపకులు తగిన శ్రద్ధను పూని సాధ్యమైనంత వరకు కాలాన్ని అధికముగా వుపయోగపెట్టుకోటానికి తగిన దానిని అభివృద్ధి చేసుకోవాలి. కాని మన అధ్యాపకులు అలాంటి వాటిలో వుత్సాహాన్ని చక్కగా చూపుతూనే వున్నారు. కానీ కొన్ని కొన్ని సమయాల లోపల కొంత కొంత మంది work load చాలా ఎక్కువగా వుంది అనుకుంటూ వుంటారు. కానీ ఆవిధముగా భావించరాదు. ఇంకా యింకా కావాలి. Time waste చేయకుండా work చేయాలి. మనము చదివిన చదువు దేని కోసము ఉపయోగించాలి. మనం చదివిన చదువును పదిమందికి అందించి సరైన రీతిలో వినియోగించినప్పుడు మనము పదిమందిని సార్థకము గావించిన వారమవుతాము. వేదము కూడా ఏమి చెప్పింది. తాను తరించి యితరులను తరింప చేయుమని చెప్పింది. మనమందరము కలిసి పని చేస్తాము. కలిసి జీవిస్తాము. కష్టములలో కలిసి పోరాడుదాము అదే

సహనా వవతు
సహనౌ భునక్తు
సహవీర్యం కరవావహై

సహనా వవతు అంటే మనమందరము కలిసి వుందాము. సహనౌ భునక్తు అంటే మనమందరము కలిసి పోరాడుదాం. సహవీర్యం కరవావహై మనమందరము కలిసి జీవిద్దాం. చూడండి ఎంత విశాలంగా చెప్పింది. దీని అర్థము వివరా తెలుసుకోటంలేదు. తెలిసినవాళ్ళు కూడను దీనిని సరైన రీతిలో వుపయోగపెట్టుకోటం లేదు. ఎందుకోసం మనం కలిసి వుండాలంటే సహస్రశీర్షా పురుషః సహస్రాక్ష

సహస్రపాత్ అనగా అన్ని శిరస్సులు, అన్ని నేత్రములు, అన్ని చేతులు భగవంతునివే. కాబట్టి యిన్ని శిరస్సులతో, యిన్ని నేత్రములతో, యిన్ని పాదములతో వుండినది భగవంతుడే అనే భావము పెట్టుకొని ఎవరికి సేవ చేసినా అది భగవత్ సేవగా మనము భావించటము దీని యొక్క అంతరార్థము. అయితే సహస్ర అని వేలకు మాత్రమే ఎందుకు పెట్టారు. వేదకాలమునాటి జనులు అంతా వేలు మాత్రమే వున్నారు. ఈ నాడు కోట్లు వున్నారు. అంతవరకు మనం పోనక్కరలేదు. రెండు వందల సంవత్సరములకు పూర్వము బ్రిటీషు వారు మన దేశములో ప్రవేశించే టప్పటికి ముప్పది తొమ్మిది కోట్లు వుంటున్నారు భారతీయులు. భారతదేశం, పాకిస్తాన్ రెండూ చేరి. ఇప్పుడు చూస్తే డెబ్బది ఎనిమిది కోట్లు ఈనాడు యావత్ ప్రపంచమంతా చూసితే 536 కోట్లు వుంటున్నారు. ఇంత మంది యీనాడు అభివృద్ధి అయినారంటే జనాభా పెరుగుతూ వుంది. ఆశలు పెరుగుతూ వున్నాయి. కనుక ఆనాడు సహస్ర శీర్షా పురుషః అంటే యీనాడు కోట్ల శిరస్సులన్ని యేకం కావాలి. ఈనాడు ఆ cooperation అనేది లేదు. అంతా operation operation. cooperation ఎక్కడుంది. అంతా operation. ఒకరికొకరు స్నేహమనేదే లేదు. ఈ 78 కోట్లమంది ఒకరికొకరు 1+1+1+... I+YOU, I+YOU యీ విధంగా మనము చేసుకుంటూ పోతే ఎంతపని సాధించవచ్చు. దీనినే ఆనాడు వేదమందు ఇంద్రయజ్ఞం, సూర్యయజ్ఞం, చంద్రయజ్ఞం యీ యజ్ఞములంతా ఎందుకోసం చేశారంటే వీడో నెయ్యినంతా పాడు చేశేందుకు కాదు. చంద్రమా మనసో జాతః చక్షోః సూర్యో అజాయత... అందరికన్నులు ఏకంగా అయిపోయి సమదృష్టితో చూడండి అని దీని కర్థం. అందరి మనసులు ఏకం కావాలి. ఇంద్రియజ్ఞమనగా అందరి చేతులూ ఏకం కావాలి. ఆ విధంగా unity వచ్చిందంటే యింతైనా divinityని సాధించవచ్చు. ఈనాడు unity లేక పోవటం చేతనే enmity పెరిగిపోతున్నది.

మన యొక్క campus ప్రశాంతిలో వుంటుండాది. బెంగుళూరులో వుంటుండాది. అనంతపురములో వుంటుండాది. అందరూ ఒకరికొకరు కలసి మెలసి, అందరూ కలసి పని సాధించామంటే ఎంతటి కీర్తినైనా, ఎంతటి విశాల భావములనైనా, ఎంతటి సేవనైనా మనం అందించవచ్చు అందుకోవచ్చు. ఇంకా ఒక విషయం మీకు తెలుపుతున్నాను. స్వామికి ఎట్టి ఆశలేదు. జగత్ కళ్యాణమే లోక కళ్యాణమే. లోకాస్సమస్తా సుఖినో భవంతు. సర్వులూ ఆనందంగా వుంటుండాలి. కనుక దీనిని లక్ష్యములో పెట్టుకొని, పిల్లలను సరైన అదుపులో పెట్టుకొని, వారికి సరైన మార్గము నందించే నిమిత్తమై రేపు వచ్చే June నుండి కూడను free education ఏ విధమైన డబ్బులేకుండా education అందించాలని మేము నిర్ణయించుకున్నాము. ప్రపంచములో ఎక్కడ కూడను యీ విధముగా లేదు. అన్ని సంస్థలలో free education. ఏ విధముగా కూడను వాళ్ళదగ్గర నుండి Tution change గాని games change గాని, medical change గాని యేదీ వాళ్ళదగ్గరనుండి మనం తీసుకునేది లేదు. ఇక్కడే కాదు primary school దగ్గరనుండి కూడను Phd

11208618

వరకునూ free education. ఈ విధముగా చేయుటం వలన మాకు వచ్చే ఫలితమేమంటే, మాకు ఆదాయం కాదు, పెద్ద పేరు కాదు, పిల్లలు మన కంట్రోలులో వుంటారు. తల్లితండ్రులు చాలా సంతోషిస్తారు. ఆ తల్లితండ్రులు కూడను పిల్లలను సాధ్యమైనంత వరకు అదుపులో పెడతారు. ఈ విధమైన సమస్యలన్నీ సరైన మార్గంలో పెట్టటానికై యీ విధమైన నిర్ణయము తీసుకున్నాము. పిల్లలను సరైన కంట్రోలులో పెట్టటానికి అవకాశము వుంటుంది. నీవు సరిగా ప్రవర్తించకుండా పోతే పంపించేస్తాము నీనుంచి మేమేది అందుకునేది లేదు. మా నుంచి నీవు అందుకోటానికి సిద్ధంగా వుండు. కనుక యీ విధంగా వుండేదానిలో యీ management కు వేరే ప్రత్యేకమైన భావములు ఒక్కటీ లేవు. కనుక మీరు management పైన ఏవిధమైన భావాలు అభివృద్ధి చేసుకోకండి. పవిత్రమైన భావాలు పెట్టుకోండి. Management ఎంత స్వచ్ఛంగానో, ఎంత నిస్వార్థంగానో, ఎంత పవిత్రంగానో, ఎన్ని విధములైన పరోపకార దీక్షతో చేస్తున్నదనే సత్యాన్ని మీరు చక్కగా విశ్వసించి తదుపరి మీరు చేయవలసిన కర్తవ్యములు మీరు చక్కగా చేయండి. మీకందరికి తెలుసు వైస్ చాన్సలర్, రిజిస్ట్రార్ వీరంతా మీకు చెప్పి వుంటారు. ఏదో మీకు UGC grants అంతా పంపిస్తున్నారు. వాళ్ళు జీతాలిస్తున్నారని మీరనుకుంటున్నారు. కాని వాళ్ళు ఎప్పుడిస్తారో యేమో కాని అది యింకా సరిగా రావటం లేదు. అందరికీ management యిస్తోంది. అది చాలామందికి తెలియదు. వాళ్ళు యిదికూడా regular గా పంపటంలేదు. మీకు తెలుసు ప్రభుత్వము యొక్క విషయము. ప్రతినెలకు కూడను, మీ దగ్గర గుట్టు పెట్టుకోనేది యేమీ లేదు; నాదే మీది మీదే నాది. ప్రతినెలకు ఐదు లక్షలు ఖర్చవుతోంది. నిన్నటి దినము లేబొరేటరీలో కెమికల్సుకి కావాలని మూడున్నర లక్షలు తీసుకున్నారు I.J. నాయుడు. ఈ విధముగా మేము డబ్బుకోసం యే మాత్రం లక్ష్యం చేయటం లేదు. మేమిచ్చేదానికి యే విధముగా కూడా లక్ష్యం చేయటం లేదు. మీరు ఆనందముగా సద్వినియోగము చేసి దానిని సరైన రీతిగా పిల్లలకందించి ఆదర్శప్రాయులైన విద్యార్థులుగా తయారు చేయాలని నేను అధికముగా మిమ్మల్ని ఆశిస్తూ యింకా దీనిని మీరు అభివృద్ధిగావించుకునే ఉత్సాహము మీరు పెంచుకొని కాలనిర్ణయం లేకుండా మీకర్మనంతా కూడను మీరంతా సద్వినియోగముగావించుకోవాలని నేను ఆశిస్తూ, ఆశీర్వదిస్తూ నా ప్రసంగాన్ని విరమిస్తున్నాను.

మరొక చిన్న విషయము. PhD పిల్లలు Chemistry, physics Biology, Mathematics అన్ని రంగాలలో వున్నారు. ఇది 1st batch కనుక వీరు సరైన అభివృద్ధి అయితే యింక ప్రత్యేకించి మనకు టీచర్లను వెతుక్కోనక్కర లేదు. మన విద్యార్థులే కనుక మన యొక్క విద్యాసంస్థలో అధ్యాపకులుగా పెడితే యింకా ఎంతైనా పని చేయించుకోవచ్చు. కనుక వాళ్ళను యిప్పుడు గైడ్ చేసే ప్రొఫెసర్సు అంతా కూడను అధిక శ్రద్ధను అభివృద్ధి పరచుకొని స్పెషల్ గా వారిని సరైన రీతిలోపల సరైన అధ్యాపకులుగా తయారు చేయటానికి

తగిన కృషి చేయాలని నేను ఆశిస్తున్నాను. వారు చాలా చక్కని పిల్లలు. అందములోనే కాదు, యిష్టములో కాని, భక్తిలో గానీ, వైరాగ్యములో గాని అన్ని విధములా వారు అర్హత కల్గిన వారు. కనుక ఆ పిల్లలలో యే మాత్రము, ఒకప్పుడు పొరపాట్లు రావచ్చును, వాళ్ళలో వున్న తప్పులు మాత్రమే చూడకుండా, వాళ్ళలో వుండే పవిత్రతను మాత్రం మనం తీసుకుని వారిని చక్కని ఆదర్శ ప్రాయమైన అధ్యాపకులుగా మీరు తయారు చేసి మీ కాలాన్ని, మీ కాయాన్ని, మీ కర్మను యింకా అధికంగా వాళ్ళను అందించి వాళ్ళ చక్కగా ఉత్తీర్ణులయ్యేటట్లుగా చేయాలని నేను మరొక తూరి ఆశిస్తున్నాను. మీకందరికీ నేనెక్కువ శ్రమనందించాను. కాని మధ్య మధ్య 15 రోజులకో ఒక రోజులకో యిలాంటి చిన్న చిన్న సమావేశాలు పెట్టుకుంటే యింతసేపు నేను మాట్లాడను, కొద్దికాదిగా మాట్లాడి మీ యొక్క సమస్యలు, మీ యొక్క అనుకూలాలు యేమిటో నేను కూడా తెలుసుకొని దానికి తగిన పరిహారం చేస్తూ వుంటే మనకు కూడా చాలా ఆనందంగా వుంటుంది. ఉత్సాహంగా కూడ పనులు చేయటానికి అవకాశము వుంటుంది. ఇప్పుడు కూడా మీకేదైనా సమస్యలుంటే తప్పక చెప్తే వాటిని సరిదిద్దుకొని అన్ని విధాలా అనుకూలాలు చేస్తాను. మీ problems అంతా ఒక్కటే. కొన్ని టేబుల్లు కొన్ని ఛైర్సు. యిదే పెద్ద problem మీకు. యింకే విధమైనవి లేవని నాకు తెలుసు. అదికూడా సరి చేస్తాను. ఇవి కూడను మీరు problem గా తీసుకోకూడదు. adjustment చేసుకుని పోవాలి తప్పక దానిని సరిచేయటానికి మేము కూడా సిద్ధముగా వుంటాము. మీకందరికీ తెలుసు. ఈనాడు ఆధునిక యుగము రావటం చేత యివన్నీ comforts కోరుతున్నాము. కాని పూర్వం యేమీ లేవు కదా! అలాంటి సమయము లోపలనే ఎన్నో విధములైన విద్యలను అభ్యసిస్తూ వచ్చారు. ఐనిస్టీన్ మీకు తెలుసు. చాలా గొప్ప తత్వవేత్త. మంచి సైంటిస్టు ఆయన చెప్పేవాడు యీ లేబరేటరీస్, యీ విధమైన ఎక్విప్ మెంటు నాకక్కర లేదు. ఒక పేపరు పెన్సిలు వుంటే చాలు. దీనిని పడవేయటానికి ఒక waste paper basket వుండాలి నాకు. అని దాని పైననే concentrate చేసి అన్నీ ఆవిధముగానే సరిచేసుకుని నేర్చుకున్నటువంటి వాడు. Physical comforts అనేవి వుండవలసినదే. కాని దానిని మీరు ప్రధానంగా తీసుకోకుండా mental comfort తీసుకోండి. తద్వారా ఎంతైనా సాధించవచ్చు. మనుష్యులు చేరటం గొప్ప కాదు. మనసులు చేరే విధానాన్ని చూసుకోండి. మనసులు కలిస్తే జగత్తంతా మన యిల్లే అవుతుంది. కేవలం మనుష్యులు కలసి మనసులు కలుసుకోకుండా పోయినట్లయితే రూము రూములో రెండు పార్టీషన్సు తయారౌతాయి. మీకేమైనా సమస్యలున్నాయా మీ vice chancellor తో, Registrar తో వాళ్ళతో వీళ్ళతో చెప్పుకున్నట్లుగా నాతో కూడా చెప్పుకుంటే నాకు ఆనందం అవుతుంది. తప్పక నేను కూడా అందులో ఒక భాగమే.